

సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం,26 డిశంబర్ 2025

8 పేజీలు


# క్రీస్తు చూపిన ప్రేమ దయ కరుణ మార్గంలో నడవాలి

- మంత్రి కొలుసు పార్థసారధి





**నూజివీడుమేజర్‌న్యూస్:** నూజివీడు పట్టణములోని బేతేలు, ఆర్,ఆర్,పేట, సమతానగర్. పలుపార్ధనా మందిరాలు, కృష్ణ విలాస్ మండపంలో క్రైస్తవ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్టమస్ వేడుకులకు ప్రత్యేక అతిథిగా హాజరై భక్తులకు ఫాదర్స్,పార్టీ నాయకులకు కార్యకర్తలకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్ధసారధి, మొదటి సారిగా చర్చికి వచ్చిన మంత్రికి ఘనంగా స్వాగతం పలికిన చర్చి ఫాదర్స్ సిస్టర్స్ పార్టీ నాయకులు అనంతరం ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి భక్తులకు అందజేసిన మంత్రి భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా క్రిస్టియన్ సోదరుల అభివృద్ధి సంక్షేమానికి రూ.150 కోట్లు కేటాయించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం క్రిస్టియన్ సంక్షేమానికి వారి అభివృద్ధికి జెరూసలేము యాత్రకు విదేశీ విద్యను అభ్యసించడానికి ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించిందని దాన్ని క్రిస్టియన్ సోదరులు సద్వినియోగం చేసుకోవాలని

- తరువాయి 2లో..

## అమరావతిలో కొలువుదీరిన అటల్ జీ తొలి భారీ విగ్రహం

- ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు,కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్
- సభలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి చౌదరి





**ఏలూరు,మేజర్‌న్యూస్:**భారతరత్న,మాజీ ప్రధాన మంత్రి అటల్‌బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి ,సుపరిపాలన దినోత్సవం సందర్భంగా గురువారం రాజధానిఅమరావతిలో ఆయన కాంస్య విగ్రహా విష్కరణ కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చేతుల మీదుగా ఘనంగా జరిగింది. ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో ఏలూరుకు చెందిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి (తపన చౌదరి) పాల్గొని వాజ్ పేయికి నివాళులర్పించారు.అంతకుముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తపనచౌదరిమర్యాదపూర్వకంగా కలిశారు. దేశంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు వాజ్‌పేయి నాందిపలికారని ఆయన జీవితం ప్రతి ఒక్క రాజకీయ నాయకుడికి మార్గదర్శకమని తపనచౌదరి పేర్కొన్నారు.నవ్యాంధ్ర రాజధానిఅమరావతిలో మొట్ట మొదటి సారిగా ఏర్పాటు చేసిన

- తరువాయి 2లో..

## పార్కులో ఆడుకోవడానికని వెళ్లిన బాలుడు మృతి





(ఫైల్ ఫోటో)

**పెనుగొండ,మేజర్‌న్యూస్:** పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండలో పార్క్ నందు ఆడుకుంటానికి వెళ్లిన బాలుడు మృతి చెందిన విషాద ఘటన నెలకొంది. గురువారం మధ్యాహ్నం పైన ఫోటోలో కనపడుతున్న బాలుడు మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాల నుండి కనుపడలేదు. ఆ తరువాత ఈసాయంత్రం విగతజీవిగా పార్క్ చెరువులో బాలుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నాడు.ఈ ఘటనతో ఆబాలుడు తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. వారిని ఓదార్చడం ఎవరి తరం కావడం లేదు.నూరేళ్లు అప్పుడే నిండి పోయినఈబాలుడి మృతిప్రమాదవశాత్తు జరిగిందా?ఈనిర్లక్ష్యం ఎవరిది? తప్పుఎవరిది?ఈదుర్ఘటనపై పూర్తిస్థాయివిచారణ జరపాలి.

## భీమవరం డీఎస్పీ జయసూర్య బదిలీ

### నూతన డీఎస్పీగా రఘువీర్విష్ణు



జయ సూర్య




రఘువీర్ విష్ణు

**భీమవరం,మేజర్‌న్యూస్:** భీమవరం డీఎస్పీ రావురి గణేష్ జయసూర్యను రాష్ట్ర ప్రభుత్వం గురువారం బదిలీ చేసింది.ఆయనను డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించింది.భీమవరం నూతన డిఎస్పీగా రఘువీర్ విష్ణును ప్రభుత్వం నియమించింది.

కాగా డీఎస్పీ జయసూర్యపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గతంలో ఆరోపణలు చేసిన నేపథ్యంలో ప్రభుత్వం జిల్లా ఎస్పి నయీం ఆస్మిని విచారణ అధికారిగా నియమించింది. ప్రస్తుతం ఆ విచారణ నివేదిక ఆధారంగా ఆయనను బదిలీ చేసినట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతోంది.

తాజాగా నూతన డిఎస్పిగా రఘువీర్ విష్ణును డిజిపి హరిష్ గుప్తా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.కాగా సంక్రాంతికి ప్రతి ఏటా ఫ్లడ్ లైట్ల వెలుగులో జోరుగా కోడిపందాలు భీమవరంలో జరగనున్న నేపథ్యంలో నూతన డిఎస్పీ నియామకం జరగడం గమనార్హం.

## రైతుగా మారిన మంత్రి రామానాయుడు






**పాలకొల్లు,మేజర్‌న్యూస్** :రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు రైతుగా మారారు. నిత్యం ప్రజలతో మమేకమవుతూ శాఖాపరమైన పనులు, పార్టీ బాధ్యతలతో అహర్నిశలు కష్టపడే మంత్రి రామానాయుడు కొద్దిపాటి తీరిక లభించినప్పుడల్లా తనకు అత్యంత ఇష్టమైన వ్యవసాయ పనుల్లో నిమగ్నం అవుతున్నారు.క్రిస్మస్ సందర్భంగా లభించిన స్వల్ప సెలవును సద్వినియోగం చేసుకుని ఆయన తన సొంతూరు ఆగర్తిపాలెంలో ఉన్న పొలానికి వెళ్లారు. ట్రాక్టర్‌తో దుక్కు దున్ని,గట్టు లంకలు వేస్తూ స్వయంగా వ్యవసాయ పనులు చేశారు.ఈ అనుభవం తనకు ఎంతో తృప్తిని,ఆనందాన్ని కలిగించిందని మంత్రి తెలిపారు.'ఎమ్మెల్యే అయినా,మంత్రి అయినా తీరిక దొరికినప్పుడు ఒక గంటైనా,ఒక పూటైనా వ్యవసాయ పనులు చేస్తే రైతు కష్టం, వ్యవసాయ విలువ నిజంగా అర్థమవుతుంది'అని మంత్రి అభిప్రాయపడ్డారు. చిన్నప్పటి నుంచీ తండ్రి వద్ద

- తరువాయి 2లో..

# ముగిసిన నరసాపురం పార్లమెంట్ సంసద్ ఖేల్ మహోత్సవ్ వేడుకలు





**2036లో భారత్ ఒలింపిక్స్‌కు**
**ఆతిథ్యం ఇచ్చేందుకు కృషి వర్చువల్ ప్రసంగంలో ప్రధాని వెల్లడి**

**భీమవరం,మేజర్‌న్యూస్:** భారతదేశం 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యమిచ్చే దిశగా అడుగులు వేస్తోందని, ఆ లక్ష్య సాధనలో భాగంగా అప్పటికి దేశానికి ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులను ఇప్పుడే గుర్తించి, మెరుగైన శిక్షణ ఇవ్వడంలో సంసద్ ఖేల్ మహోత్సవ్ కీలక పాత్ర పోషిస్తుందని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. ?గురువారం భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయీ జయంతి, సుపరిపాలన దినోత్సవం సందర్భంగా, నరసాపురం పార్లమెంట్ పరిధిలోని సంసద్ ఖేల్ మహోత్సవ్ ముగింపు వేడుకలు భీమవరం విష్ణు కాలేజీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా 300 పైగా పార్లమెంట్ స్థానాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులతో ప్రధాని మోదీ వర్చువల్ విధానంలో పాల్గొని ప్రసంగించారు. ప్రధాని మాట్లాడుతూ 2014కు ముందు క్రీడాకారుల ఎంపికలో అవినీతి, బంధుప్రీతి రాజ్యమేలేవని, గత దశాబ్ద కాలంలో ఆ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి పారదర్శకతను తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఒకప్పుడు క్రీడలు కేవలం నగరాలకే పరిమితం అయ్యేవని, నేడు గ్రామాల్లోని ప్రతిభావంతులకు కూడా అపరిమితమైన అవకాశాలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. క్రీడాకారులు కేవలం వ్యక్తిగత విజయం కోసమే కాకుండా దేశ గౌరవం కోసం, మువ్వన్నెల జెండా కీర్తిని విశ్వవ్యాప్తం చేయడం కోసం ఆడాలని ఆయన పిలుపునిచ్చారు.కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆధ్వర్యంలో నరసాపురం పార్లమెంట్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో ఈనెల 23 నుండి జరిగిన ఈ క్రీడా సంబరాల్లో భాగంగా క్రీడాకారులకు చెస్, వాలీబాల్, బాస్కెట్ బాల్, కబడ్డీ పోటీలను నిర్వహించారు. భీమవరంలో జరిగిన ముగింపు వేడుకలకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఊరు పేరు మాదే... జిల్లా పేరే అడగొద్దు?






**బుట్టాయిగూడెం:** మేజర్ న్యూస్: ఊరి పేరు మాదే గాని జిల్లా పేరు మాత్రం అడగొద్దు. కన్ఫామ్ అయ్యాక కచ్చితంగా రాస్తాం అనుకున్నారో ఏమో కానీ కొన్ని చోట్ల జిల్లా పేరు పశ్చిమగోదావరి గానే కొనసాగుతుంది. మండలంలోని కర్రెడ్లగూడెం అంగన్వాడి కేంద్రం భవనంపై పశ్చిమగోదావరి జిల్లా అని ఉంది. కొత్త జిల్లా ఏర్పాటయి సంవత్సరాలు గడుస్తున్నా జిల్లా పేరు మాత్రం మార్చడం లేదు. అంగన్వాడి కేంద్రాన్ని విజిట్ చేసే అధికారులకు ఇది కనిపించలేదా లేక జిల్లా పేరు కన్ఫర్మ్ అయ్యాక మారుద్దామని అనుకున్నారో ఏమిటో తెలియదు అంటు స్థానిక ప్రజలు వాపోతున్నారు. గత వైయస్సార్సీపి ప్రభుత్వం హయాంలో రాష్ట్రవ్యాప్తంగా పార్లమెంటు నియోజక వర్గం వారీగా జిల్లాల పేర్లు మార్చారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ని మార్చి ఏలూరు జిల్లాగా ఏర్పాటు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పోలవరం జిల్లా ఏర్పాటును తెరమీదకి తెచ్చారు. ఏలూరు జిల్లా ఉంటుందా లేక పోలవరం జిల్లా ఉంటుందా అనేది అర్థం కాక ప్రజలు సతమతమవుతున్నారు. అందుకేనేమో అంగన్వాడి సిబ్బంది జిల్లా పేరు కన్ఫర్మ్ అయ్యాక మార్చుదాం కంగారెందుకు అనుకున్నారేమో అంటూ స్థానిక ప్రజలు చెబుతున్నారు. ప్రభుత్వం జిల్లా పేరును కన్ఫామ్ చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# అలజడులు సృష్టించే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి





**ఏలూరు,మేజర్ న్యూస్:**సమాజంలో అలజడి సృష్టించి పబ్బంగడుపు కోవాలనుకుంటున్న వారిపట్ల ప్రజలు, పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఎమ్మెల్యే, బీపీ జిల్లా అధ్యక్షులు బడేటి చంటి సూచించారు. మన కళ్ళ ఎదుట అన్యాయం జరుగుతుంటే ప్రతిఘటించాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందన్నారు. ఏలూరు 19వ డివిజన్ హనుమాన్ నగర్ లో దివ్యాంగుడు దిగమర్తి శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే బడేటి చంటి తన సొంత నిధులతో సమకూర్చిన బడ్డీకొట్టును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎన్నికల ముందు తొలి అడుగు కార్యక్రమంనిర్వహిస్తున్న సమయంలో దిగమర్తి శ్రీనివాస్‌కు చెందిన బడ్డీకొట్టును వైసీపీ నాయకులు నిర్ధాక్షణ్యంగా తొలగించారన్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. అప్పుడు ఇచ్చిన మాట ప్రకారం మాజీ ఎమ్మెల్యే, దివంగత బడేటి బుజ్జి వర్ధంతి ముందురోజే శ్రీనుకు బడ్డీకొట్టు అందజేసినట్లు తెలిపారు. బడ్డీ కొట్టు వంటి వాటిని దౌర్జన్యంగా తొలగిస్తున్నప్పుడే అదితప్పు అని అడ్డుకుంటే ఇటువంటి వాటికి బ్రేక్ పడుతుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి అగ్రనేతలు కృషిచేస్తున్నారని ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి రప్పా రప్పా అంటూ వ్యాఖ్యలు చేస్తూ సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తున్న వారిని శాశ్వతంగా దూరంపెట్టాలని హితవుపలికారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు, 19వ డివిజన్ పార్టీ ఇన్‌ఛార్జ్ పైడి పార్వతి, క్లస్టర్ ఇంచార్జ పైడి వెంకటరావు, కో క్లస్టర్ ఇంచార్జ్ మెరుగుమాల శ్రీనివాసరావు, డివిజన్ కో ఇన్చార్జ్ అంబటి రజిని, తెలుగుదేశం పార్టీ నాయకులు పాండ్రంకి భాస్కర్, జంకుల సతీష్, దావులూరి రాంబాబు, లక్ష్మణరావు మాస్టారు,ఆర్నేపల్లితిరుపతి పాల్గొన్నారు.

# క్రీస్తు చూపిన ప్రేమ దయ కరుణ మార్గంలో నడవాలి

మొదటిపేజి తరువాయి

దానికి కావలసిన నా వంతు సహాయ సహకారం అందిస్తామని మంత్రి తెలిపారు.క్రైస్తవుల కుటుంబాలు మంచి ప్రేమ గల వారని గుర్తుచేశారు. దేవుడు దృష్టిలో మానవులంతా సమానం ఎవరికి కావలసిన అవసరాలు వారికి పుట్టించినప్పుడే వారికి సమృద్ధిగా ఇస్తారని తెలిపారు. దేవుడి దయతో మాత్రమే ఈ పదవులు ప్రభుత్వాలు ఏర్పడతాయి అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే ప్రభుత్వాన్ని కూడా ఆశీర్వదించాలని ఫాదర్స్ ను, కోరారు.ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో రాష్ట్ర ప్రజలు జీవించాలనిప్రార్ధించానన్నారు.ప్రభు వారి ఆశీస్సులు అందరిపై ఉండాలి.నూజివీడు నియోజకవర్గ ప్రజలు, జిల్లా,రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని,అందరిజీవితాల్లో ఈకార్యక్రమంలో నాయకులు తెలుగుదేశం కూటమి నాయకులు చర్చి ఫాదర్లు సిస్టర్స్,చర్చి, పెద్దలు,సిహెచ్, దుర్గాప్రసాద్, రఘు,ఆది,వాసు, చందు, ఇళయరాజా,రమేష్, తదితరులు ప్రభు వారి ఆశీస్సులు పొందారు.

# అమరావతిలో కొలువుదీరిన అటల్ జీ తొలి భారీ విగ్రహం

మొదటిపేజి తరువాయి

అతిపెద్ద విగ్రహం అటల్ జీది కావడం మనందరికీ గర్వకారణమని ఆయన అన్నారు.అటల్ జీ చూపిన బాటలోనే నేడు కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తున్నాయని తపన చౌదరి అన్నారు.

## రైతుగా మారిన మంత్రి రామానాయుడు

మొదటిపేజి తరువాయి

నేర్చుకున్న వ్యవసాయ పనులను,అవకాశం దొరికిన ప్రతిసారి చేస్తూ అన్నం పెట్టే అన్నదాత కృషిలో తానూ భాగస్వామిగా ఉండడం వ్యక్తిగతంగా ఎంతో సంతృప్తినిస్తుందని డాక్టర్ నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## క్రిస్మస్ కానుకలు పంపిణీ చేసిన కూటమి సభ్యులు

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** క్రిస్మస్ సందర్భంగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు ( నానాజీ) అధ్వర్యంలో తూరంగిలో ఉన్న 18 చర్చిల్లోని దైవజనులకు 4000 కేక్స్, 32 పాస్టర్స్ కు గిఫ్టులు కూటమి సభ్యులు పంపిణీ చేయడం చేశారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులు పితాని తేజ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి నియోజకవర్గంలో ఉన్న అన్ని చర్చిలకు ప్రతి సంవత్సరం కేక్స్ గిఫ్ట్స్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పదవి లేనప్పుడు ప్రజల కోసమే పాటు పడ్డ నాయకుడు నానాజీ అని, మీ ప్రార్థనలతో మా నాయకుడు గెలుపుకు దీవెనలు అందించిన మీ అందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజా క్షేమం కోసం పాటుపడే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ వీరికి క్రీస్తు ఆశీస్సులు ఉంటాయని ప్రార్థన చేశారు. మాజీ ఎంపీటీసీ పితాని రాము మాట్లాడుతూ క్రిస్టమస్ ప్రతీ కుటుంబంలోనూ వెలుగులు నింపాలని నిండు మనస్సుతో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు పితాని తేజ, వల్లూరి రాజా స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్, గరగా రామలక్ష్మణ్, స్టేట్ ప్రోగ్రామింగ్ కమిటీ మెంబర్ జనసేన, జన సైనికులు ఆకుల మణి, చీపురుపల్లి చంటి, బుల్లబాయిరెడ్డి నగర్ నాయకులు రవితేజ, శ్రీనివాస్, టీడీపీ నాయకులు బొబ్బిలి గోవిందు, సుందరపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో ధనుర్మాస ప్రసాద వితరణ

**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక దేవాలయం వీధిలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామివారి దేవస్థానంలో ధనుర్మాస మహోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతోంది. ఈ నెల 17-12-2025 నుండి ప్రారంభమైన ఈ వితరణ కార్యక్రమం జనవరి 14, 2026 వరకు నిరంతరాయంగా కొనసాగుతుందని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

# ఎస్.టి ఉద్యోగ సంఘ నాయకులకు సేవా తపస్వి పురస్కారాలు




**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా నాయకులు సాలా భోగేశ్వరరావు, సాతుపాటి శ్యాంబాబుకు సేవా తపస్వి పురస్కారాలు లభించాయని సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు తెలిపారు.ఇరువురు నాయకులు సుదీర్ఘకాలం నుంచి ఎస్టీలతో పాటు సమాజంలో ఉన్న విభిన్న వర్గాలకు చెందిన నిరుపేదలకు ఉచిత సేవలు అందిస్తున్నారన్నారు.

అభినయ నృత్య భారతి 30వ వార్షికోత్సవ సందర్భంగా ఆ సంస్థ వారికి సేవా తపస్వి పురస్కారాలను ప్రకటించిందని వెంకటేశ్వర్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతి శాఖ,రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి సమితి సహకారంతో ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్స్, వై.ఎం. హెచ్.ఏ సంస్థ,దీపక్ నెక్స్ జన్ కంపెనీల ప్రధాన భాగస్వామ్యంతో నాట్యాచార్య డి.హేమ సుందర్ ఈ సేవా తపస్వి అవార్డులను ఈనెల 27న ఏలూరులో బహుకరిస్తున్నార న్నారు. పురస్కారానికి ఎంపికైన సీనియర్ నాయకులు సాలా భోగేశ్వరరావు పోస్టల్ డిపార్టెంట్లో ఉద్యోగ ఆరంభం నుంచి 55 ఏళ్ల పాటు నిరవధికంగా సామాజిక సేవలో ఉన్నారని,ప్రస్తుతం ఎస్టీ ఉద్యోగుల సంఘానికి నేషనల్ జాయింట్ సెక్రటరీగా వ్యవహరిసు న్నారన్నారు.ఖజానా శాఖలో గెజిటెడ్ అధికారిగా సేవలందిస్తున్న సాతుపాటి శ్యాంబాబు గత 20 సంవత్సరాలుగా నిరుపేద విద్యార్థిని - విద్యార్థులకు విద్యాపరమైన సేవలతో పాటు, బిడ్డల నిరాధరణకు గురైన వృద్ధులకు సేవలందిస్తున్నారు.

ఇరువురి పురస్కార మహోత్సవానికి ఎస్టీ ఉద్యోగ సంఘ నాయకులు,సభ్యులతో పాటు సామాజిక శ్రేయోభిలాషు లు కూడా హాజరుకావాలని ఎస్టీ ఉద్యోగ సంఘం కోరింది.

# అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం



**చాట్రాయి,మేజర్ న్యూస్:** మండలంలోని జనార్ధన వరం గ్రామంలో బుధవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా రెండు ఇల్లు కాలిపోయాయి. మంత్రి కొలుసు పార్థసారధి దృష్టికి స్థానిక నాయకులు సమస్యను తీసుకువెళ్లగా మంత్రి వెంటనే స్పందించారు. అగ్ని ప్రమాద బాధితులు నడిపింటి రాంబాబు, నడిపింటి స్వామి లకు చెరొక 5 వేల రూపాయల నగదు, చెరొక 25 కేజీల బియ్యం తక్షణ సహాయం కింద అందజేయాలని రెవిన్యూ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మదాసు చిన్న పుల్లయ్య, మాజీ సర్పంచ్ పలగాని దుర్గారావు, బోరిగొర్ల తిరుపతిరావు, నడిపింటి వెంకటేశ్వరరావు, గుర్రాల మల్లయ్య, అడిమెల్లి మోషే, పులపాక రఘు, పులపాక పెద్దపందు, నడిపింటి కిశోర్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# పులికాట్ సరస్సు వద్ద మత్స్యకారులతో సమావేశమైన కార్పొరేషన్ చైర్మన్ కొల్లు



**సూళ్లూరుపేట/నర్సాపురం,మేజర్ న్యూస్ :** రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు గురువారం సూళ్లూరుపేట నియోజకవర్గం తడ మండలం పులికాట్ సరస్సు, పరిధిలో ఉన్న మత్స్యకారులతో సమావేశం అయి పులికాట్ నది తీరాన్ని పరిశీలించారు. రాష్ట్ర బెస్తా కార్పొరేషన్ చైర్మన్ బొమ్మనా శ్రీధర్ తో కలసి ఆ ప్రాంతంలోని మత్స్యకారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సరస్సు మీద 15వేలు మంది మత్స్యకారులు ఆధారపడి జీవిస్తున్నారని, వారి జీవన శైలినీ తీర్చే విధంగా కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తుంది అని చెప్పారు.బోటులు, ఇంజిన్లు, వలలు, నెట్ మేకింగ్ సెంటర్, కమ్యూనిటీ హాల్ కావాలని కోరారు.అలాగే విద్యాపరంగా గురుకుల పాఠశాల కట్టించాలని కోరారు.ఈ పులికాట్ సరస్సు మధ్య దీవిలో దాదాపు 2వేల మంది మత్స్యకారులు అక్కడే నివసిస్తూ అక్కడే ఉంటున్నారు. వీళ్ళకు ఏ విధమైన వైద్య సదుపాయం లేక ఇబ్బందిపడి ఈ పులికాట్ సరస్సు దాటుకునే వైద్యం నిమిత్తం కూడా రావాలి (బాలింతలు అయిన, పురుడు పోసుకున్న వారు అయిన) ఇక్కడికి వచ్చి వెళ్లాలి నిమిత్తంగా వాళ్ళందరూ ఆ సరస్సులో ఒక అంబులెన్స్ బోటు కావాలని వాళ్లు అడిగారు. స్థానిక ఎమ్మెల్యేదృష్టికి సమస్యలను తీసుకెళ్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పరిష్కారానికి కృషి చేస్తామని పెద్దిరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, ఎఫ్టిఐ మైహిజ, పరుమన్, జయపాల్, సుందర మూర్తి, దేశపన్, సాగర్ మిత్ర, తడ దేశప్ప రామాపురం దేశప్ప, పెరిమాల్ కొప్పన సురేష్, అలాగే ఫిషరీస్ సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాల అధికారి చిన్న మృతి



**మొగల్తూరు, మేజర్ న్యూస్ :** మొగల్తూరు మండల సచివాలయాల అధికారి ముచ్చర్ల నాగేశ్వరరావు (చిన్న) గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. పట్టణంలోని స్టీమర్ రోడ్ లో మెడికల్ షాప్ వద్ద అస్వస్థతకు గురై కుప్పకూలిన చిన్నాను వెంటనే ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించే ప్రయత్నం చేశారు. అప్పటికే చిన్న మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మొగల్తూరు పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తూ ఇటీవల డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి పొందారు. మండల సచివాలయాల అధికారిగా ఆయన కొనసాగుతున్నారు.చిన్న మృతి పట్ల నర్సాపురం మొగల్తూరు ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, పలు రాజకీయ పార్టీల నాయకులు సంతాపం తెలిపా రు. అందర్నీ ఆప్యాయంగా పలకరించే చిన్న మృతి పట్ల పంచాయతీ కార్యదర్శుల సంఘం తీవ్ర విచారం వ్యక్తం చేసింది.

# రూ.3కోట్లతో బయ్యనగూడెం-దిప్పకాయలపాడు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**కొయ్యలగూడెం, మేజర్ న్యూస్** మండలంలోని బయ్యనగూడెం నుంచిసరిపల్లి-వంకబొత్తప్పగూడెం-కిచ్చప్పగూడెం మీదుగా దిప్పకాయలపాడు సమీపం వరకూ సుమారు 7 కి.మీ. ఆర్ అండ్ బి రోడ్డు అభివృద్ధికి రూ.3కోట్లు మంజూరు అయ్యాయి. ఈ రోడ్డు నిర్మాణ పనులు ఇటీవలే ప్రారంభమై చురుగ్గా సాగుతున్నాయి. బయ్యనగూడెం పీహెచ్ సీ సమీపంలోని కనకదుర్గమ్మ దేవాలయం సమీపం వరకూ సీ.సీ.రోడ్డు అక్కడ నుండి దిప్పకాయలపాడు సమీపం వరకూ బీటీ రోడ్డు నిర్మాణ పనులు మొదలయ్యాయి. మెటల్,తారు,చిప్స్‌తో రోలింగ్ చేస్తూ ముమ్మరంగా పనులు చేస్తున్నారు. బయ్యన గూడెం పీహెచ్ సీ నుంచి సరిపల్లి వరకూ రోడ్డు నిర్మాణం పూర్తి కావచ్చింది.ఈ ఆర్ అండ్ బీ రోడ్డు బయ్యనగూడెం నుంచి దిప్పకాయలపాడు-మంగపతిదేవిపేట-బోడిగూడెం-బర్రెంకొండ నగరం మీదుగా గోపాలపురం మండలంలోని రేగులకుంట సరిహద్దు వరకూ అభివృద్ధి పరచవలసి ఉన్నది. అయితే ప్రస్తుతం దిప్పకాయలపాడు సమీపం వరకే నిధులు మంజూరు కావడంతో రోడ్డు అభివృద్ధి దిప్పకాయలపాడు వరకే జరగనుంది.మిగిలిన సుమారు 7కి.మీ.రోడ్డు గోతులు,గుంతలతో ప్రయాణీకు లకు నరకంగా మారింది.మిగిలిన రహదారి అభివృద్ధికి నిధులు ఎప్పటికి మంజూరవుతాయో ప్రయాణీకుల ఇబ్బందుల నుంచి ఎప్పటికి విముక్తి కలుగుతుందోనని ప్రజలు అంటున్నారు.ఈ మిగిలిన భాగానికి త్వరగా నిధులు మంజూరు చేసి,రోడ్డు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

# ఘనంగా సేవ పూర్తి ప్రదాత సింగంశెట్టి సత్యరాజ్ జన్మదిన వేడుకలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనే లేదన్న మహాకవి శ్రీశ్రీ మాటలు ప్రతివారు గుర్తు చేసుకోవాలని జంగారెడ్డిగూడెం ఎస్.ఆర్.టీవీ అధినేత సింగంశెట్టి సత్యరాజ్ మున్సిపల్ కార్మికులకు ఉద్దేశించి మాట్లాడుతూ వారిని అభినందించారు.గురువారం సత్యరాజ్ పుట్టినరోజును పురస్కరించుకొని మున్సిపాలిటీలో పనిచేస్తున్న 120 మంది పారిశుద్ధ్య కార్మికులకు వైసీపీ నాయకుడు బత్తిన చిన్నా నూతన వస్త్రాలను బహుకరించారు.

పురుషులకు షర్టు,ఫాంటు మహిళలకు చీర,జాకెట్ ను అందించారు. ఈ సందర్భంగా బత్తిన చిన్నా మాట్లాడుతూ సేవారంగం గురించి అవగాహన కలిగిన మిత్రుడు సత్యరాజ్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న వారిని గుర్తించి కొత్త బట్టలు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.జడ్పీటిసి పోల్నాటి బాబ్జి మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా కార్మికులను గుర్తించి వారికి కొత్త బట్టలు పంచి పెట్టటం ముదవహం అన్నారు.అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 80 మంది రోగులకు సత్యరాజ్ పండ్లు,రస్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మర్రి వెంకటేశ్వర రావు,సినీ డైరెక్టర్ బి. ప్రసాద్ రాజు,మానవత చైర్మన్ అల్లూరి రామకృష్ణ,జిల్లా కన్వీనర్ త్రిపుర రమేష్ సీనియర్,జర్నలిస్ట్ కె.ఎస్.శంకరరావు ప్రముఖ ఆడిటర్ దాకారపు కృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్ వలవల తాతాజీ,కఠారి వాసు,జెట్టి ఉమా,కొంబాడ సాగర్,తదితరులు పాల్గొన్నారు.


**CHANGE OF SURNAME**

**I, VENKATAMURALI KALNEDI** (Old SurName) S/o. Venkata Pathi Naidu, Resident of Sriramavaram Village, T. Narsapuram Mandal, Eluru District, Andhra Pradesh - 534 467. I have Changed my SurName as **KALNEEDI VENKATA MURALI** (New SurName) S/o. Venkata pathi Naidu, Hereafter my Name is Known as **KALNEEDI VENKATA MURALI** (New SurName)

# మానవుల రక్షణ కోసం క్రీస్తు సిలువలో మరణం




– క్రిస్మస్ వేడుకలలో బొమ్మిడి నాయకర్ ట్రస్ట్ చైర్మన్ సునీత

**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ :** ప్రపంచంలోని మానవులందరి రక్షణ కోసం ఏసుక్రీస్తు సిలువలో మరణించారని, త్వరలో తిరిగి భూమి పైకి వస్తారని బొమ్మిడి నాయకర్ ట్రస్ట్ చైర్మన్, ఎమ్మెల్యే నాయకర్ సతీమణి సునీత అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మణేశ్వరం గ్రామం కట్టా వారి మెరకలో ఎమ్మాయు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా సునీత మాట్లాడుతూ శాంతి, అహింస, తోటి వారికి సహాయ పడటం, దైవ మార్గంలో నిలవడం తదితరవిషయాలను ఏసుక్రీస్తుప్రపంచానికి తెలిపాం ని అన్నారు.ఆయన చూపిన మార్గంలో అందరూ పయనించాలని,అప్పుడే ప్రపంచ మానవులంతా సుఖ సంతోషాలతో ఉంటారన్నారు.మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్,ఆర్డీవో దాసిరాజు,మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని తదితరులు మాట్లాడుతూ ప్రపంచంలోని క్రైస్తవులంతా ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ క్రిస్మస్ అన్నారు.డిసెంబర్ నెల ఎంతో పవిత్రమైనదని,ఈ నెల మొదటి నుండి ఆఖరి వరకు ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా పండుగలు నిర్వహిస్తారు అన్నారు. గుంటూరు జిల్లా ఫిరంగి పురానికి చెందిన దైవ సేవకులు పాస్టర్ డేవిడ్ వర్మ క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కే కృష్ణవేణి,రమేష్ నాయుడు క్రిస్మస్ ప్రాధాన్యతను వివరించారు. రుస్తుంబాధ సర్పంచ్ బందెల భారతి, పలువురు కౌన్సిలర్లు, కౌరు పెద్దిరాజు, మల్లెపూడి వాసు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శెట్టిబలిజకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది వై ఎస్ఆర్.సిపి యే



**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో శెట్టిబలిజకు అధిక ప్రాధాన్యత ఇచ్చి,గౌరవించిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది ఏకైక పార్టీ వై.ఎస్.ఆర్.సి.పి పార్టీ యే అని పలువురు శెట్టిబలిజ సంఘ నాయకులు స్పష్టం చేశారు. జంగారెడ్డిగూడెం డివిజన్ శెట్టిబలిజ సమావేశం గురువారం జరిగింది. సమావేశంలో పార్టీ ప్యానల్ మాట్లాడుతూ ఏలూరులో జరిగిన శెట్టిబలిజ క్యాలండర్ ఆవిష్కరణకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ వైఎస్ఆర్ పార్టీపై అనుచిత వాక్యాలు చేయటం సమంజసంకాదని ఖండించారు. రాజ్యసభకు పిల్లి సుభాష్ చంద్రబోస్‌ను పంపించిన ఘనత వైసీపీదే నాని గుర్తు చేశారు. ఉభయ గోదావరి జిల్లాల్లో డిసిసిబి చైర్మన్ పదవి బిసిలైన శెట్టి బలిజలకు కేటాయించడం జరిగిందని,ఎమ్మెల్సీగా కుడుపూడి సూర్య నారాయణరావు,కౌరు శ్రీనివాసరావు,గత ఎన్నికల్లో నర్సాపురం,రాజమండ్రి పార్లమెంట్, రాజమండ్రి రూరల్,పాలకొల్లు ఎమ్మెల్యేలుగా, ఎంపిలుగా అవకాశం కల్పించిన పార్టీ కూడా వైసీపీదే అన్నారు. జనరల్ కేటగిరిలో జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్ పర్సన్‌గా బత్తిన నాగలక్ష్మి,శెట్టిబలిజ అయిన మాజీ సీఎం జగన్ కేటాయించారని తెలిపారు. ఇకనైన మంత్రి సుభాష్ తను అనుచిత వాక్యాలు మనకొక పోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. సమావేశంలో రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి కుక్కల ధర్మరాజు,ఏ పోలవరం సర్పంచ్ జుత్తిగ శ్రీనివాసరావు,వనచర్ల లింగస్వామి,గుబ్బల వెంకటేశ్వర రావు,గద్దెడ శ్రీనివాస్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం పట్టణంలోని స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

గౌరవ అధ్యక్షుడిగా ఈగల కొండబాబు, అధ్యక్షుడిగా గింజాల రామకృష్ణ, ఉపాధ్యక్షుడిగా మఠం లోవరాజు (కౌన్సిలర్), ప్రధాన కార్యదర్శిగా కుండల నాగ సురేష్ కుమార్, కోశాధికారిగా కొల్లుబోయిన దుర్గా ప్రసాద్, సహాయ కార్యదర్శులుగా కొల్లు అప్పలరాజు, గింజాల నాని, మొల్లి శివ శంకర్ ప్రసాద్‌ల, గౌరవ సలహాదారుడిగా ఈగల త్రిమూర్తులు, యువజన విభాగం అధ్యక్ష, కార్యదర్శులుగా మఠం సతీష్, కొయ్యన ఫణీంద్రలను ఎన్నుకున్నారు. అలాగే పలువురు కమిటీ సభ్యులు సంఘ బాధ్యతలు స్వీకరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ ఎజెండా





– సిపిఐ నేతలు డేగా ప్రభాకర్,బండి వెంకటేశ్వరరావు

**ఏలూరు,మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ఏలూరు ఏరియా 15వ డివిజన్ కార్యదర్శి పుప్పాల కన్నబాబు ఆధ్వర్యంలో, 1వ డివిజన్ కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మి ఇందిరా ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ 100వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 15వ డివిజన్ నందు జరిగిన వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన సిపిఐ జిల్లా సమితి సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రష్యా విప్లవస్ఫూర్తితో 1925 డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్లో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు 100 సంవత్సరాల కాలంలో దేశ స్వాతంత్రం సాధించడంలో కీలకపాత్ర వహించి స్వతంత్ర అనంతరం దేశంలోని సంస్థానాలను విలీనం చేయడం కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు చేసిందని తెలిపారు.డేగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం సిపిఐ ఎన్నో ఉద్యమాలు నిర్వహించిందన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే కమ్యూనిస్టులు మరింత బలపడాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, సమాఖ్య వ్యవస్థ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడగల శక్తి కమ్యూనిస్టు పార్టీకే ఉందన్నారు. కనీస వేతనం, ఉద్యోగ భద్రత, కార్మికుల హక్కులు వంటివి అన్నీ పోరాడి సాధించుకున్నవేనని గుర్తు చేశారు. ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర పోరాటంలో ప్రజలందరినీ సంఘటిత పరిచి వారిలో దేశభక్తిని రగులుకొల్పి స్వాతంత్రం పోరాటంలో పాల్గొనేలా చేసిన పార్టీ సిపిఐ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్ సిపిఐ నాయకులు బళ్ళ కనకదుర్గారావు,సాయన అభిలాష్,జిస్వాతి, కొండేటి రాంబాబు,సకురు అప్పలరాజు, పుప్పాల వీర్రాజు, కే సురేష్, జి శివ, పి.నూకరాజు, జి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ మిషనరీలు చేస్తున్న సేవాలు అభినందనీయం : జెట్టి గురునాధరావు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** క్రైస్తవ మిషనరీలు చేస్తున్న ప్రజా సేవా కార్య క్రమాలు అభినం దనీయమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జెట్టి గురునాధరావు అన్నారు. స్థానిక రాముడు కుంట కాలనీలో గురువారం రెడీమ్ ఇండియా మినిస్ట్రీస్ ఫాదర్ చిక్కాల జోసెఫ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జెట్టి గురునాధరావు ముందుగా క్రైస్తవ సోదర, సోదరీమణుల కు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కటింగ్ చేశారు. ఫాదర్ చిక్కాల జోసెఫ్ 250 మంది పేదలకు సమకూర్చిన రగ్గులను గురునాథరావు అందజేశారు. అనంతరం 200 మందికి భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రాముడు కుంట కాలనీవాసులు, రాముడుకుంట అభివృద్ధికి గురునాథరావు అందించిన సహాయాన్ని మరచిపోలేమని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి ప్రెసిడెంట్ కర్పూరం గవరయ్య గుప్తా(నాని),కౌన్సిలర్ నేకూరి కిషోర్,సొసైటీ మాజీ ప్రెసిడెంట్ గూడపాటి రాధాకృష్ణ, వైసీపీ నాయకులు షాబోలు రవి, ఎస్.కె రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు చూపిన మార్గం అనుసరణీయం

– ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** తోటి వారికి సాయం చేయడమే ఏసుక్రీస్తు బోధనలు ఆదర్శనియమని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. క్రిస్మస్ పురస్కరించుకుని తణుకు నియోజకవర్గంలోని ఇరగవరం, అత్తిలి, తణుకు మండలాల్లోని ఆయా చర్చిల్లో గురువారం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే రాధాకృష్ణ పాల్గొని మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే ఏకైక పండుగ క్రిస్మస్ అని ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు, పాస్టర్లకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం రాత్రి నుంచి చర్చిల్లో, పలు సంఘాలు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని కేకు కట్ చేశారు.ప్రతి ఒక్కరు ఏసుక్రీస్తు చూపిన ప్రేమ,దయ,శాంతిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఆయా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రాధాకృష్ణ పాల్గొన్నారు. ఆయన వెంట పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలతోపాటు పాస్టర్లు, క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తె



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పట్టణంలో కుమార్తె తండ్రికి తలకొరివి పెట్టిన విషాదకర ఘటన చోటు చేసుకుంది. ప్రముఖ దర్శకుడు దాసరి నారాయణరావు కంటే కూతుర్నే కనాలి అనే చిత్రం అప్పట్లో సంచలనం అయింది, అది నేటి సమాజంలో రుజువయింది పాలకొల్లు పట్టణం గుత్తుల వారి పేటకు చెందిన పంపన నరసింహస్వామి (రాజు)ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తూ జీవిస్తున్నారు, మృతునికి భార్య చంద్రకళ,కుమార్తే ఉన్నారు,ఈ క్రమంలో రాజు అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. కుమారుడు లేకపోవడంతో కుమార్తె రూప హిందూ స్మశాన వాటికలో తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించింది. ఈ ఘటన పలువురిని కలచివేసింది.


# రైతు నాయకులు అప్పలరాజుపై పీడి చట్టం ఉపసంహరించుకోవాలి




**ఉండి,మేజర్ న్యూస్:** రైతు నాయకులు, సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. అప్పలరాజు పై అక్రమంగా బనాయించిన పిడి యాక్ట్ ను వెంటనే ఉపసంహరించుకుని ఆయనను వెంటనే విడుదల చేయాలని సిపిఎం పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి జేఎన్వి గోపాలన్ డిమాండ్ చేశారు. గురువారం ఉండి మెయిన్ సెంటర్లో సిపిఎం జిల్లా నాయకులు ధనికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జెవిన్వి గోపాలన్ మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న అప్పలరాజును అక్రమంగా చట్ట విరుద్ధంగా నిర్బంధించి పీడీ యాక్ట్ పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. పేద రైతులు అందులోనా అసైన్డ్ భూములను సాగు చేస్తున్న దళిత గిరిజన బలహీన వర్గాల వారి కోసం అలాగే వృత్తి ఉపాధి కోల్పోయే వ్యవసాయ కార్మికులు మత్స్యకార ఇతర వృత్తి వార్ల ప్రయోజనాలను కాపాడడానికే అప్పలరాజు ఉద్యమంలో పాల్గొని నాయకత్వం వహించారే తప్ప వారి సొంత ప్రయోజనాల కోసం కాదని తెలిపారు. ఫార్మా ల్యాబ్, కార్పొరేట్ల కొమ్ముకాసి వారిని సంతృప్తి పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చీర్ల శేషగిరిరావు, నాయకులు కొట్టాడ వెంకటేశ్వరరావు,పెళ్లూరి సుబ్రహ్మణ్యం, నక్కా వెంకటేశ్వర్లు, మోపిదేవి రాము, నిమ్మితి కిషోర్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలో పని చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు





**ఏలూరు,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని జిల్లా టిడిపి అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు.పార్టీ పదవులు పొందిన ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు.పవర్ పేట లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఉదయం సందడి వాతావరణం నెలకొంది. టిడిపి పార్టీ అధిష్టానం ప్రకటించిన ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ కమిటీలో అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఏడుగురికి పదవులు లభించాయి. ఈ నేపథ్యంలో పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి,ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ ఆధ్వర్యంలో వారికి అభినందన సభ నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన గూడవల్లి వాసు, అధికార ప్రతినిధి పూజారి నిరంజన్, జిల్లా పార్టీ మీడియా కోఆర్డినేటర్ చల్లా వెంకట సత్య వరప్రసాదరావు (కంప్యూటర్ ప్రసాద్),కార్యదర్శి చింతాటి జ్యోతి, ఆర్గనైజింగ్ కార్యదర్శులు అహ్మద్ ఖాజా షేక్,జంపా సూర్యనారాయణలను జిల్లా అధ్యక్షులు బడేటి చంటి,మేయర్ నూర్జహాన్ శాలువాలు, పుష్పగుచ్చాలతో అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బడేటి చంటి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ వారికి ఎప్పుడూ సముచిత స్థానం లభిస్తుందని పేర్కొన్నారు. పదవులకు దూరంగా ఉండే చల్లా వెంకట సత్య వరప్రసాదరావు మీడియా వ్యవహారాలు సమర్థవంతంగా నిర్వహిస్తారన్న నమ్మకంతో ఆయన వద్దంటున్నా తానే ఒప్పించి మీడియా కోఆర్డినేటర్ గా నియమించినట్లు తెలిపారు. అనంతరం పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు జిల్లా పార్టీలో పదవులు పొందిన వారిని శాలువాలు, పూలమాలలతో అభినందించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఏఎంసీ ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఈడా ఛైర్మన్ పెద్ది పోయిన శివప్రసాద్,డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహే శ్వరరావు, నగర పార్టీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం,కార్యదర్శి రెడ్డి నాగరాజు,పార్టీ నాయకులు బెల్లపుకొండ కిషోర్,ఈతకోట శ్రీనివాస రావు,ఆర్నేపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ త్యాగరాజ స్వామి సేవ,శాస్త్రీయ సంగీత,నృత్య మహోత్సవం





**ఏలూరు,మేజర్ న్యూస్:** హిందూ యువజన సంఘం (వై.యం.హెచ్.ఏ.), కళాదీపిక నృత్య అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం వై.యం.హెచ్.ఏ హాలులో శ్రీ సద్గురు త్యాగరాజ స్వామి వారి ఆరాధన సందర్భంగా శ్రీత్యాగరాజ స్వామి పంచరత్న కృతుల సేవ శాస్త్రీయ సంగీత,నృత్య మహోత్సవాన్నిఘనంగా నిర్వహించారు.సంస్థ నిర్వాహకులు ముందుగా నటరాజ స్వామికి త్యాగరాజ స్వామి కి పూలమాలను సమర్పించి జ్యోతి ప్రకాశంతో కార్యక్రమాలను ప్రారంభించారు.తొలుతగా ఏర్పాటు చేసిన కళాదీపిక న ృత్య అకాడమీ గురువు పార్వతీ రామచంద్రన్, విద్యార్థినులచే పంచరత్న కీర్తనలకు ప్రదర్శించి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను కట్టిపడేశాయి. వైఎంహెచ్ఏ మేనేజ్మెంట్ కమిటీ సహాయ కార్యదర్శి డాక్టర్ గుడిపాటి లలితా శర్మ రచించిన శ్రీరామ పద్య శతం శ్రీ త్యాగరాజ స్వామి కృతుల స్ఫూర్తితో పుస్తకాన్ని కళారత్న డాక్టర్ మోదుమూడి సుధాకర్ ఆవిష్కరించారు. తదుపరి ప్రదర్శించిన ప్రముఖ సంగీత విద్వాంసులు 'కళారత్న' విద్వాన్ మోదుమూడి సుధాకర్ విజయవాడకు చెందినఎ.ఐఆర్.ఆర్టిస్ట్, అంజనాసుధాకర్ కుమారి,సాత్విక, వలివేటి నీరజ వార్లచే బృందగానం.ఆలపించినత్యాగరాజ కృతులు,కీర్తనలు అలరించాయి.వాద్య సహకారంగా ఎస్.వి.ఎస్. కృష్ణమోహన్, వయోలిన్ కె.అనిల్ కుమార్, మృదంగం,ఎస్.కుమార్ బాబు,వేణువు ఎన్.ఫణికుమార్, ఘటంతో సహకారాన్ని అందించారు.ఈ కార్యక్రమాల్లో హిందూ యువజన సంఘంమేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు యర్రా సోమలింగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కేవీసత్యనారాయణ ,కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షుడు యిరదల ముద్దుకృష్ణ,ప్రధాన కార్యదర్శి మజ్జి సూర్యకాంతరావు,కళాదీపిక నృత్య అకాడమీ వ్యవస్థాపకులు ఏ పార్వతీ రామచంద్రన్,మేనేజ్మెంట్ కమిటీ ఉపాధ్యక్షులు కేకే గుప్తా ఎంవివిఎస్ నాగేశ్వరరావు,వేమా కోటేశ్వరరావు, కార్యనిర్వాహక కమిటీ ఉపాధ్యక్షులు ఎల్ వెంకటేశ్వర రావు (ఎల్ వి ఆర్), సహాయ కార్యదర్శులు కేబి రావు,బొప్పన వెంకట రాజా,సభ్యులు కే శ్రీనివాస్, సభ్యులు దువ్వి హేమసుందర్ గుత్తా కౌసలేంద్రరావు, యిరదల పద్మ ప్రభావతి,బిజెకె మురళీధర్, పుల్లాభట్ల పురుషోత్తమరావు,తిరువీధి లోకేశ్వరరావు, పి.కృష్ణానందరావు,పివిఎస్ ఆర్కే శాస్త్రి ,పరిమి సావిత్రి,పలువురు సభ్యులు ఆద్యాంతం రక్తి కట్టించిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఏలూరు నగరవాసులు కళాభిమానులు పాల్గొన్నారు.

## ఏ క్లాస్ వెస్ట్ పారిష్ చర్చ్ ప్రారంభించిన విప్ నాయకర్



**నరసాపురం, మేజర్ న్యూస్:** పట్టణంలో క్రిస్మస్ పర్వదిన వేడుకలు అత్యంత వేడుకగా జరిగాయి. ఈ పవిత్ర దినాన 'ఎ' క్లాస్ వెస్ట్ పారిష్లో నూతనంగా నిర్మించిన క్రిస్ట్ లూథరన్ చర్చిని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ గురువారం ప్రారంభించారు. లోకరక్షకుడైన యేసుక్రీస్తు జన్మదినం (క్రిస్మస్) సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, క్రైస్తవ సోదరులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన చర్చి భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ శాంతికి, స్నేహానికి చిహ్నామని పేర్కొన్నారు. నరసాపురం నియోజకవర్గ ప్రజలందరిపై దేవుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ కురియన్ జోసెఫ్,మోస్ట్ రెవ.డాక్టర్ కె.ఎఫ్.పరదేశి బాబు,మున్సిపల్ ఛైర్మన్ బర్రె శ్రీ వెంకటరమణ, చర్చి పాస్టర్లు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ను చర్చి కమిటీ సభ్యులు ఘనంగా సన్మానం చేసి, జ్ఞాపికను అందజేశారు.

## మంత్రి కొలుసు చొరవతో రూ.3లక్షల సహాయం



**చాట్రాయి, మేజర్ న్యూస్:** మండలంలోని పర్వతాపురం వాసి కల్లేపల్లి వెంకటేశ్వరరావుకు గృహ నిర్మాణ,సమాచార శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 3,1,003 రూపాయలు సహాయం అందినట్లు తెలిపారు. వెంకటేశ్వరరావు మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతూ గుంటూరు ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. స్థానిక మండల టిడిపి నాయకులు వెంకటేశ్వరరావు పరిస్థితిని మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం అందజేశారు.మంత్రి కొలుసుకు వారి కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చాట్రాయి మండల టీడీపీ అధ్యక్షులు ఇజ్జి గాని వెంకటేశ్వర రావు మండల కమిటీ ఆర్గనైజంగ్ సెక్రటరీ బూబత్తుల చెన్నారావు, పర్వతాపురం టీడీపీ గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరావు, క్లస్టర్ -1 ఇంచార్జి ఉయ్యాల దిలీప్ కుమార్,నాయకులు పలగాని రంగారావు, నారాయణ, శివ, లక్ష్మినారాయణ, రఘు, బయగాని సుమన్, రాము, నాగరాజు, మిద్దె వెంకటసాయి కుమార్ పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా కార్యదర్శిగా ఉండ్రు అబ్రహాం



**ఉండి,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శిగా టిడిపి సీనియర్ నాయకుడు ఉండ్రు అ ( బ ఎ ˇ ె ం నియామకం పట్ల ఉండి మండల టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కరిమెరక నాగరాజు ఆధ్వర్యంలో అబ్రహం కు సాలువా కప్పి పూలమాలలతో ఘనముగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఉండి మండల టిడిపిలో అబ్రహం తనదైన ముద్రవేశారని పార్టీ అభ్యున్నతికి కష్టపడి పని చేశారని పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుంది అనడానికి అబ్రహం నియామకం ఒక నిదర్శనమని వారన్నారు. ఈ సందర్భంగా ఉండ్రు అబ్రహం మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, జిల్లా పార్టీ అధ్యక్షుడు మంతెన రామరాజు, తదితర పెద్దలు నాపై నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతకు ధన్యవాదాలు తెలియజేశారు పార్టీ అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధురాలిని ఢీకొట్టి

# తప్పించుకు పోయిన గుర్తుతెలియని వాహనం



భీమడోలు,మేజర్ న్యూస్ : గుండుగొలను – రాజమండ్రి జాతీయ రహదారిపై పొలసానిపల్లి ఫ్లై ఓవర్ వద్ద గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వృద్ధురాలు తీవ్రంగా గాయ పడ్డారు. ద్వారకా తిరుమలకు చెందిన ఉప్పల విజయలక్ష్మి ఏలూరు నుంచి ద్వారకాతిరుమల వెళ్ళేందుకు ప్రైవేటు వాహనంపై పొలసానిపల్లి ఫ్లై ఓవర్ వద్దకు వచ్చారు. అక్కడినుంచి ద్వారకాతిరుమల వెళ్లే బస్సు కోసం రోడ్డు దాటే ప్రయత్నం చేశారు. గుర్తు తెలియని వాహనం రోడ్డు దాటే ప్రయత్నంలో ఉన్న విజయలక్ష్మిని ఢీకొని వెళ్లిపోయింది.ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన విజయలక్ష్మి భద్రత కోసం డివైడర్ పైకి ఎక్కే ప్రయత్నం చేశారు.విఫలం కావడంతో రోడ్డుపైనే ఉండిపోయారు. ఇంతలో అటుగా వచ్చిన పొలసానిపల్లి సర్పంచ్ దంపతులు రహీమా బేగం హసేన,హసేన వృద్ధురాలను డివైడర్ పై చేర్చేందుకు సహకరించారు. తీవ్రంగా గాయపడిన విజయ లక్ష్మి తన వివరాలను తెలిపే పరిస్థితిలో లేరు.దీనిని గమనించిన సర్పంచ్ దంపతులు ఆమె సేద తీరేందుకు సహకరించారు. ఆమె వద్ద గల ఆధార్ కార్డు ఆధారంగా వివరాలను తెలుసుకొని,వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ క్రమంలో వారు108 సర్వీసు కు సమాచారం అందజేశారు. తక్షణమే అక్కడికి చేరుకున్న 108 వాహనం పైలట్ సుబ్బారావు, టెక్నీషియన్ ప్రదీప్ తగురీతిలో బాధితురాలికి వైద్య సహకారం అందజేశారు.

భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స తర్వాత, కాలు విరిగిన నేపథ్యంలో ప్రైవేటు వైద్యశాలకు ఆమెను తరలించారు. గాయపడిన ఆమెను కుటుంబ సభ్యులకు సమాచారం అందజేయడంతో పాటు,చికిత్స కోసం వైద్యశాలకు తరలించేందుకు సహకరించిన సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## హెల్మెట్‌లు ధరించి ప్రాణాలు కాపాడుకోండి : ఏఎస్పి సుస్మిత



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : స్థానిక ఏ ఎస్ పి సుస్మిత ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో రహదారి భద్రత అవగాహన కార్యక్రమాన్ని పోలీస్ శాఖ నిర్వహించింది. ఈ భారీ స్పెషల్ డ్రైవ్ లో నెంబర్ ప్లేట్లు లేనటువంటి వారిపై జరిమానాలు విధించకుండా వాహనదారులతో హెల్మెట్లను కొనుగోలు చేయించి అప్పటికప్పుడే నెంబర్ ప్లేట్లు అమర్చుకునేలాగా ఏఎస్పీ సుస్మిత ఏర్పాట్లు చేయించారు.ఇకపై ఎవరైనా నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపిన వాటిని స్వాధీనం పరుచు కుంటామని హెచ్చరికలు జారీ చేశారు. ఏఎస్పి సుస్మిత స్వయంగా రంగంలోకి దిగి వాహన తనిఖీలు చేపట్టారు.హెల్మెట్ లేని వాహనదారులను సరియైన పత్రాలు లేని వారిని రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.

యువతను ఆమె హెచ్చరించారు. రహదారి ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో అధిక సంఖ్యలో యువత ఉండటం ఆందోళన కరంగా ఉందన్నారు.విధిగా హెల్మెట్లు ధరించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్,వాహన పత్రాలు లేకుండా ప్రయాణించడం నేరమని హెచ్చరించారు. పలు అంశాలను భద్రత నియమాలను వివరించారు. ట్రాఫిక్ నియమాలు పాటించి పోలీసులకు సహకరించి ప్రమాదాలను నివారించాలని ఏఎస్.పి సుస్మిత తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ ఎంవి సుభాష్,ఎస్ఐ వరప్రసాద్,ట్రాఫిక్ పోలీసులు,సిబ్బంది పాల్గొన్నారు.

## బిషప్ జయరావు ఆశీస్సులు పొందిన మేయర్ దంపతులు



ఏలూరు,మేజర్ న్యూస్ : క్రిస్మస్ పండుగ శుభదినాన మోస్ట్ రెవ.బి షప్ పొలిమేర జయ రావు ఆశీస్సులను మేయర్ నూర్జహాన్ ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు పొందారు.క్రిస్మస్ పండుగ సందర్భంగా నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్-ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు స్థానిక సెయింట్ థెరిస్సా పాఠశాల ప్రాంగణంలో ఉన్నచర్చికి వెళ్లారు.క్రీస్తు జననం గురించి,ఆచరించే విధానాన్ని గురించి బిషప్ పొలిమేర జయరావు ప్రసంగాన్ని విన్నారు. అనంతరం బిషప్ పొలిమేర జయరావు మేయర్ నూర్జహాన్-ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు ప్రజలకు మంచి సేవలు అందించాలని ప్రభువు శక్తిని ప్రసాదించాల ని ప్రార్థించి ఆశీస్సులు అందజేశారు. అనంతరం మేయర్ నూర్జహాన్-ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు బిషప్ పొలిమేర జయరావుకు పుష్పగుచ్ఛాన్నిఅందజేసి శాలువా కప్పిసన్మానించిక్రిస్టమస్‌శుభాకాంక్షలు తెలియజేశారు.

# హస్తకళల ఎగ్జిబిషన్ విజయవంతం

### : ఐఎల్‌టిసి కన్వీనర్ నాగ తులసిరావు



నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్: ఈనెల 20 నుండి 24 వరకు కేంద్ర హస్తకళల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎక్స్ పో విజయవంతం అయిందని ఇంటర్నేషనల్ లెస్ ట్రేడ్ సెంటర్ కన్వీనర్ కలవకొలను నాగ తులసి రావు తెలిపారు.ఈ ఏడాది మార్చిలో ప్రయోగాత్మకంగా మొదటి ఎగ్జిబిషన్ కంసేల్ నిర్వహించామ న్నారు. రెండవ ఎక్స్ పో ఈనెల 20 నుండి 24 వరకు నిర్వహించామ న్నారు. గురువారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడారు. దేశంలోని 15 రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు స్టాల్స్ ఏర్పాటు చేసి ఆ ప్రాంతంలో సాంప్రదాయ బద్ధముగా తయారుచేసి వినియోగించే వస్తువులను మన ప్రాంత వాసులకు పరిచయం చేశారన్నారు.చేతి వృత్తుల ద్వారా తయారు చేసిన గృహో పకరణాలు, అలంకార వస్తువులు, వస్త్రాలు, వివిధ రకాల పనిముట్లను ఈ ప్రాంత వాసులు చూసి ఎంతో సంబరపడ్డారన్నారు. అవసరమైన పనిముట్లను కొనుగోలు చేశారన్నారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా దేశంలోని వివిధ రకాల సాంప్రదాయ వస్తువులను ఐఎల్‌టిసిలో రెండవసారి ఎగ్జిబిషన్ లో ప్రజలు ఎంతో సంతృప్తి చెందా రని నాగ తులసి రావు తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతానికి సహకారం అందించిన రెవెన్యూ, పోలీస్ ఇతర అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత



చాట్రాయి,మేజర్ న్యూస్ : మండలంలోని పోలవరం గ్రామానికి చెందిన రెండు కుటుంబాల వారికి మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరు చేసినట్లు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మరిడి వెంకటేశ్వరరావు (చిట్టిబాబు) తెలిపారు. మాకరాజు సత్యనారాయణ రాజుకు 30 వేల రూపాయలు,కొక్కిరపాటి సత్యనారాయణకు 28వేల680 రూపాయలు మంజూరవగా బాధితులకు గురువారం చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో పోలవరం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బిలుగుది జయరాజు, పోలవరం కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ యర్రా ప్రసాదరావు, తమ్మిలేరు ప్రాజెక్టు కమిటీ అధ్యక్షుడు యర్రా రమేష్, పాపన జానకిరామయ్య , పజ్జూరి చెన్నారావు, మోరంపూడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా కమిటీలో జంగారెడ్డిగూడెంనకు అధిక ప్రాధాన్యత





జంగారెడ్డి గూడెం, మేజర్ న్యూస్: ఏలూరు పార్లమెంట్ నియో జకవర్గం టిడిపి కమిటీని పార్టీ అధిష్టాన వర్గం ప్రకటించింది. ఈ కమిటీలో జంగారెడ్డిగూడెం పట్టణానికి, మండలానికి అధిక ప్రాధాన్యత లభించిందని పార్టీ శ్రేణులు ఆనందిస్తున్నారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షులుగా రావూరి రామకృష్ణ, పార్లమెంట్ ఆర్గనైజింగ్ శక్రటరీగా బొల్లు నాగజ్యోతి,పార్లమెంట్ నియోజకవర్గం అధికార ప్రతినిధులుగా బొబ్బర రాజ్ పాల్ కుమార్, పాకనాటి ఝాన్సీ మండలంలోని వేగవరం నకు చెందిన బొల్లు నాగజ్యోతిలను నియమించారు. వీరిలో రావూరి కృష్ణ జంగారెడ్డిగూడెం పట్టణ టిడిపి అధ్యక్షు లుగా, బొబ్బర రాజ్ పాల్ కుమార్ సీనియర్ టిడిపి లీడర్‌గా పలు పదవులను అలంకరించి, పార్టీ విజయానికి,కార్యక్రమాలు అమలులో విశేషంగా సేవలందించారు.తమను జిల్లా పదవుల్లో నియమించినందుకు వారు పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు,జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు,ఎంపి పుట్టా మహేష్ కుమార్‌కు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావులకు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

## వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం





జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : భారత్‌ను శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దటంలో అటల్ బిహారి వాజ్ పేయి దేశ ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు నాయకులు నివాళులర్పించారు. భారతరత్న వాజ్ పేయి 101వ జయంతిని పురస్కరించుకొని స్థానిక శేషాద్రి నగర్ లోని వాజ్ పేయి సెంటర్ వద్ద గురువారం పట్టణ బిజెపి అధ్యక్షులు తాతికొండ సుధాకర్ అధ్యక్షతన సుపరిపాలన దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు,పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్,జడ్పిటిసి పోల్నాటి బాబ్జి,జనసేన కౌన్సిలర్ వలవల తాతాజీ, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు రావూరి కృష్ణ, ప్రముఖ సంఘ సేవకులు దాకరాపు కృష్ణ,బిజెపి సీనియర్ నాయకులు అర్జుల మురళీకృష్ణ,వేమూరి శ్రీనివాస్, మానేపల్లి రామారావు,సొలస రవికుమార్, పారేపల్లి సత్యనారాయణ, గ్రంథాలయ చైర్మన్ కొప్పాక శ్రీనివాసరావు,తదితరులు పాల్గొని వాజ్ పేయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు వాజ్ పేయి జీవిత విశేషాలను వివరించారు.

# విశ్వబ్రాహ్మణ సంఘం కార్యవర్గం ప్రమాణస్వీకారం



**చాట్రాయి, మేజర్ న్యూస్:** మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం గురువారం సంఘం స్థలములో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నూజివీడు నియోజకవర్గ విశ్వ బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు అరిగే పిచ్చయాచారి అధ్యక్షత వహించారు. సంఘ నూతన అధ్యక్షులుగా గ్రంథాల నాగ మన్మధరావు, కార్యదర్శిగా కోడూరి పురుషోత్తమ చారి,కోశాధికారిగా కొవ్వాడ మోహనా చారి,ఉపాధ్యక్షులుగా ఆయించ సతీష్ కుమార్,కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పిచ్చయా ఆచారి సంఘ పటిష్టతకు ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలన్నారు. ఎజెండాలోని అంశాలను పరిగణలోకి తీసుకుని సంఘ సభ్యులు ముందుకు సాగాలన్నారు. సంఘ సభ్యులు చాట్రాయిలో దాతలు అందజేసిన స్థలములో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టేలా కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి పేరును ఒక జిల్లాకు ఏర్పాటు చేసేలా త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తామని కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన కోరారు.

నూతన కార్యవర్గ సభ్యులను పలువురు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు, సలహాదారులు, ఎర్రోజు రాంప్రసాద్, కుమ్మరి కుంట భాస్కరరావు, లింగోజు కృష్ణమా చార్యులు, బావి గోపాచారి, ఉప్పల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాలతో క్రిస్మస్ వేడుకలు



**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** విశ్వవ్యాప్తంగా నిర్వహిస్తున్న సెమీ క్రిస్మస్ వేడుకల అనంతరం క్రిస్మస్ ఆరాధనలతో ముగిశాయి. ముదినేపల్లి మండ లంలో ఆర్.సి.యం చర్చిలో ఫాదర్ మరియదాసు, లెమన్స్ ఇవాంజిలికల్ ఫెలోషిప్‌లో బ్రదర్ జాషువా ,రమేష్ , కర్నేలు ,వడాలిలో ఇమ్మానుయేల్ విశ్వాసుల సహవాసం చర్చిలో సిస్టర్ జయ డానియల్,సిఎస్ఐ ,బాప్టిస్ట్ , సాల్వేషన్ ఆర్మీ , సిబిసిఎన్ సి , గ్రామ గ్రామాల్లో చర్చిల్లో ఆరాధనల్లో క్రీస్తు జనన సందేశాలు అందించి కేకులు కట్ చేసి పరస్పర క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## టిడిపి అధికార ప్రతినిధిగా శ్యామ్ ,ఉపాధ్యక్షుడిగా పాండురంగారావు





**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** ఏలూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా పులవర్తి శామ్యూల్ (శ్యామ్),ఉపాధ్యక్షునిగా పోసిన పాండురంగారావు లను నియమిస్తూ పార్టీ అధిష్టానం నియమాకం చేసింది. ముదినేపల్లి మండలం చిగురుకోట గ్రామానికి చెందిన శ్యామ్ , ఊటుకూరు గ్రామానికి చెందిన పోసిన పాండురంగరావులను పార్టీ అధిష్టానం గుర్తించి వారికి పదవులు రావడంతో మండల టిడిపి నాయకులు అభినందనలు తెలిపారు.

## పలు గ్రామాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామాలలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలోని పంచాయతీ పార్కు వెనుక ఉన్న చర్చిలో మండల వాణిజ్య విభాగ అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ పాల్గొని కేకును కట్ చేశారు. ఒకరికొకరు కేక్ తినిపించుకుని క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీస్తు సర్వ మానవాళికి సందేశాన్ని అందించేందుకు మానవ రూపంలో భూమిపై జన్మించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, క్లస్టర్ ఇంచార్జ్ చంద్రశేఖర్,పెద్దింటి సత్యనారాయణ ఉన్నారు.

## గిరిజనులపై దాడులు, నిర్బంధాలు ఆపాలి

**– భూ సమస్యలు పరిష్కరించాలి : వామపక్ష పార్టీల డిమాండ్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** బుట్టాయిగూడెం మండలం ఇనుమూరు గ్రామంలో గిరిజనులపై దాడులు చేయడం, తప్పుడు కేసులు బనాయించడాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి. గిరిజనులపై దాడులు నిర్బంధాలను వెంటనే ఆపాలని, భూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి,సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నాయకులు యు.వెంకటేశ్వరరావు (యు.వి), ఎంసిపిఐ రాష్ట్ర నాయకులు సావనంపూడి నాగరాజు,సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు సాలి రాజశేఖర్ తదితరు వామపక్ష నేతలు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల భూ సమస్యల పట్ల రెవెన్యూ అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని, భూస్వాములకు కొమ్ముగాస్తున్నారని వారు విమర్శించారు. ఏజెన్సీ భూ సమస్యలలో పోలీసుల జోక్యం చేసుకోకూడదని జీవో నెంబర్ 1049/28- 7-2007 ఉన్నదని,ఈ జీవోకి విరుద్ధంగా పోలీసులు ఏజెన్సీ భూ సమస్యల్లో జోక్యం చేసుకొని గిరిజనులు,పేదలపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని తెలిపారు. గిరిజనులు వేసుకున్న పంటలను ట్రాక్టర్లతో దున్నివేసి ధ్వంశం చేస్తుంటే తగదని గిరిజనులు అడిగితే వారిపై దాడి చేసి, కొట్టి గాయపరిచారని, గిరిజన మహిళలపై సైతం మగ పోలీసులే దాడి చేసి కొట్టారని ఆరోపించారు.

ఈ దాడుల్లో చంద్రశేఖర్ అనే గిరిజనుడు తీవ్రంగా గాయపడ్డాడని, మహిళలతో సహా మరికొందరు గిరిజనులకు కూడా గాయాలయ్యాయని అన్నారు. కానీ వాస్తవాలకు భిన్నంగా గిరిజనులే నేరస్తుల అన్నట్లు,గిరిజనులు అరాచక చర్యలకు పాల్పడినట్లుగా పోలీస్,రెవెన్యూ అధికారులు చిత్రీకరిస్తూ తప్పుడు కేసులు నమోదు చేయడం అన్యాయం అన్నారు.

## ఫిబ్రవరి 12,13 టెక్ ఫెస్ట్ టెక్ టైటాన్స్ సదస్సు



**ఏలూరు,మేజర్ న్యూస్:** సిహెచ్.ఎస్.డి.సెయింట్ థెరెసా మహిళా స్వయంప్రతిపత్తి కళాశాల కు చెందిన కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12,13 తేదీలలో జరగనున్న ప్రతిష్టాత్మక టెక్ ఫెస్ట్ "టెక్ టైటాన్స్" ను ప్రకటించారు.

ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ సునీలా రాణి, అలాగే పిజి డైరెక్టర్ అండ్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సిస్టర్ సుశీల సమక్షంలో ఈ ఫెస్ట్ అధికారిక బ్యానర్ ఆవిష్కరణ జరిగింది.

ఈ ప్రత్యేక కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి క్రీస్తు బోధనలే శిరోధార్యం : చదలవాడ జ్ఞాన్‌ప్రకాష్





**నరసాపురం,మేజర్ న్యూస్:** కులం, మతం, దేశాల మధ్య వైషమ్యాలు పెరిగి ప్రపంచ శాంతికి విఘాతం కలుగుతున్న తరుణంలో యేసు క్రీస్తు చూపించిన శాంతి మార్గమే శిరోధార్యమని కేర్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, ప్రముఖ న్యాయవాది చదలవాడ జ్ఞాన్ ప్రకాష్ అన్నారు. వై ఎన్ కళాశాల వీధిలో కేజిల్ ప్రాంగణంలో గల ఆత్మదీపం ప్రేయర్ టెంపుల్ లో గురువారం నిర్వహించిన క్రిస్మస్ ఆరాధనలో పాల్గొన్నారు. చిన్నారులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ అహింస ప్రేమ, సత్యం, గురించి క్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ప్రభావితం చేసాయన్నారు. ముఖ్యంగా యువత పెడమార్గం పట్టకుండా క్రీస్తు మార్గాన్ని ఆచరించాలన్నారు. ప్రపంచంలోని క్రైస్తవులంతా ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆలపించిన క్రైస్తవ గీతాలు, వాక్యాలు అందరినీ అలరించాయి.

## అపర భద్రాద్రిలో రాములోరి తెప్పోత్సవానికి ముస్తాబు



**చాట్రాయి,మేజర్ న్యూస్:** అపర భద్రాద్రిగా పేరొందిన చాట్రాయి మండలంలోని చనుబండ గ్రామంలో కొలువై ఉన్న ముక్కోటి ఉత్సవాలలో భాగంగా రాములోరి తెప్పోత్సవానికి స్వామివారి కొలను ముస్తాబు చేస్తున్నారు. శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత కోదండరామ స్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమం 29వ తేదీన ఘనంగా నిర్వహించనున్నారు. ఇందుకు గాను కొలను శుభ్రపరచడంతో పాటు పాత మండపాన్ని తొలగించడం జరిగింది. నూతన శోభ వెల్లివిరిసెలా స్వామి వారి కొలనులో ఆలయాన్ని నిర్మించి రంగులు అద్ది, కొలనులో నీటిని నింపారు. మునుపెన్నడూ జరిగిన విధంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## పలు చర్చిల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎంపి ప్రతినిధులు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరులోని పలు చర్చిలకులకు ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్ గారు క్రిస్మస్ పండుగ రోజున కేక్‌లు పంపారు. అందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షల సందేశాన్ని పంపారు. ఎంపీ ఆదేశాల మేరకు కార్యాలయ ప్రతినిధులు ఆయా చర్చి ఫాస్టర్ లకు కేక్ ల అందచేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, సేవ, త్యాగం, క్షమ, కరుణ వంటి అత్యుత్తమ జీవన మార్గాలను మానవ జాతికి అందించి,ఇతరుల కోసం జీవించడం అనే గొప్ప సందేశాన్ని నేర్పిన క్రీస్తు జన్మదినం ఎంతో పవిత్రమైనదన్నారు. మానవత్వాన్ని చాటే ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ఎంతగానో ప్రభావితం చేశాయని అవి అందరికీ ఆచరణీయమని ఎంపి పేర్కొన్నారు.

# టీడీపీ ఏలూరు జిల్లా కమిటీ నియామకం

**– జిల్లా కార్యాలయ కార్యదర్శిగా ఉప్పాల,మీడియా కో-ఆర్డినేటర్‌గా చల్లా ప్రసాద్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ కమిటీని పార్టీ అధి స్ఠానం బుధవారం ప్రకటించింది. కొద్దిరోజుల క్రితమే జిల్లా అధ్య క్షుడిగా బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ప్రధాన కార్య దర్శిగా జగ్గవరపు ముత్తారెడ్డిలను ప్రక టించిన విషయం విదితమే. జిల్లా కార్యవర్గంలో మరో 40 మందికి తాజాగా చోటు కల్పించారు.గతంలో ఈ సంఖ్య 32గా ఉండగా దాన్ని 40 పదవులకు పెంచారు.జిల్లా కార్యాలయ కార్యదర్శిగా ఏలూరు నగరానికి చెందిన మున్సిపల్ మాజీ చైర్మన్, ఈడా చైర్మన్‌గా పని చేసిన ఉప్పాల జగదీష్ బాబును నియమించారు. పార్టీ మీడియా కన్వీనర్‌గా ఏలూరుకు చెందిన చల్లా ప్రసాద్‌ను నియమించారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గూడవల్లి శ్రీనివాస్ (ఏలూరు), రావూరి రామకృష్ణ (చింతలపూడి),కానల కోదండ రాంబాబు,వంగపండు సత్యనారాయణ (ఉంగుటూరు), పోసిన పాండురంగారావు,పాలెం ఏడుకొండలు (కైకలూరు), బొప్పన సుధాకర్ (దెందులూరు),ఆకు అరుణ కుమారి (పోలవరం).పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు జంపా సూర్యనారాయణ,అహ్మద్ ఖాజా షేక్ ఉప్పాల జగదీశ్ బాబు,బొప్పన సుధాకర్, చల్లా ప్రసాద్ (ఏలూరు),దొండపాటి యేసుపాదం,ఆరేపల్లి శ్రీనివాస్(నూజివీడు), పారేపల్లి వెంకట రామయ్య, కొమరం మల్లేశ్వరరావు(పోలవరం),ఉప్పలపాటి రామ్ ప్రసాద్ (దెందులూరు),బొల్లు నాగజ్యోతి (చింతలపూడి), బోయిన గోవర్ధన రావు (కైకలూరు) నియమితులయ్యారు.

పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు పూజారి నిరంజన్ (ఏలూరు),పాకలపాటి ఝాన్సీరాణి,బొబ్బర రాజ్పాల్ (చింతలపూడి),సలగలగోపి(ఉంగుటూరు,జరం చాందిని(పోలవరం) ,గుడిపూడి రవితేజ,సంపెంగ వేణుగోపాల్ తిలక్ (దెందులూరు). పులవర్తి శ్యామ్యూల్ (కైకలూరు), వీరకుమార్(నూజివీడు).జిల్లా కార్యదర్శులు చింతాటి జ్యోతి(ఏలూరు),చెరువుగట్టు రామ్మోహన్రావు (చింతలపూడి), తలవంటి వెంకట రాజశేఖర్ (నూజివీడు), అంబళ్ల కృష్ణకుమారి (ఉంగుటూరు), దేవరపల్లి ఆడమ్, తాణంకి సురేష్ (దెందులూరు), గుళ్లపూడి దుర్గ.గుమ్మళ్ల నాగార్జున (పోలవరం), మౌనిక నాగలక్ష్మి (కైకలూరు) ట్రెజరర్లుగా యర్రా వెంకటలక్ష్మి (ఉంగుటూరు),సోషల్ మీడియాకో-ఆర్డినేటర్‌గా మన్నెల్లి బాలు(పోలవరం) నియమితులయ్యారు.

# విశ్వవ్యాప్త రక్షకుడు ఏసుక్రీస్తు



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** విశ్వవ్యాప్త రక్షకుడు ఏసుక్రీస్తు అని ప్రేమను, కరుణను పంచిన యేసు ప్రభువు ప్రపంచానికి కొత్త మార్గదర్శకాన్ని చూపించారని సెయింట్ మార్క్ లూథరన్ చర్చ్ ప్యారిష్ పాస్టర్ రెవరెండ్ ఆమెన్ అన్నారు. స్థానిక సెయింట్ మార్కు లూథరన్ దేవాలయంలో క్రిస్మస్ వేడుకలను గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘ డెలిగేట్ కాశీ విమల కుమారి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాస్టర్ ఆమెన్ మాట్లాడుతూ క్రీస్తు పుట్టిన రోజు ప్రపంచ మానవాళికి వెలుగునిచ్చిందని అన్నారు. యేసుక్రీస్తు చూపిన ప్రేమ, దయ, శాంతి సర్వమానవాళికి మార్గాలను చూపించిందని అన్నారు. ప్రేమ,శాంతి, సేవ అనే శాశ్వత విలువల్ని ప్రపంచానికి అందించిన ఏసుప్రభు జన్మదినమైన క్రిస్మస్‌వేడుకలు నేడు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్నాయని ఆయన తెలియజేశారు. ఏసుక్రీస్తు చూపిన ఆజ్ఞలను ప్రతి ఒక్కరు గైకొని మంచి మార్గంలో నడవాలని ఆయన సూచించారు. మానవుల పాప పరిహారం కోసమే ఆయన ఈ లోకంలో జన్మించారని పాస్టర్ ఆమెన్ వివరించారు. అనంతరం భారీ కేక్ ని కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్టర్నేట్ డెలికేట్ బుడుపుల పద్మమాలిని, ఫార్మా డెలికేట్ ఊబా సూర్యప్రకాశరావు, పిసిసి తలారి రాజు, ఎల్సిసి సభ్యులు కట్టా రత్నకుమారి, గేదెల వరప్రసాద్, గుర్రం యోహాను, కాశి రాకేష్, కట్టా రత్నకుమారి, కట్టా నాని, బట్టు రవికుమార్, మద్ద ఆనంద్, నిలరు గన్య, కొదం ఆనంద్, ముప్పినవారి గూడెం సంఘస్తులు తదితరులు భారీగా హాజరయ్యారు.

# అవతార్ మెహెర్ బాబా మందిరం 73వ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బడేటి




**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మికత మనిషిని ఉన్నతమైన మార్గానికి తీసుకువెళ్ళే ఆలంబన కావాలని దిశానిర్దేశం చేసిన దైవం అవతార్ మెహెర్ బాబా అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రస్తుతించారు. ప్రేమతో సందేశం ఇవ్వటమే కాకుండా దాని ఆచరణలో చూపించిన దైవమని కొనియాడారు. ఏలూరు కట్టా సుబ్బారావు తోటలోని మెహెర్ నిలయంలో గురువారం అవతార్ మెహెర్ బాబా ఏలూరు కేంద్రం 73వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో టిడిపి జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలుత ఆయనకు కేంద్రం నిర్వాహకులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం మెహెర్ బాబా చిత్రపటానికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ మెహెర్ బాబా మనిషిలోని స్వార్ధభూతాన్ని తరిమికొట్టేందుకు ప్రయత్నించారన్నారు.

మనల్ని మనం సంస్కరించుకోవడంలోనే గొప్పతనముందని చేతల్లో నిరూపించారని ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఈడ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గూడవల్లి శ్రీనివాస్,జిల్లా పార్టీ అధికార ప్రతినిధి పూజారి నిరంజన్, నాయకులు సోమిశెట్టి రాము,కోనేరు శ్రీధర్,సత్యవాడ దుర్గాప్రసాద్, కడిమి రమేష్,పిఎన్ఆర్ నాగేశ్వరరావు, ఆర్నేపల్లి తిరుపతి, పెనుబోయిన మహేష్ కుమార్ యాదవ్, మెహెర్ బాబా కేంద్రం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జాతరలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు 'పల్లా',జిల్లా అధ్యక్షులు బడేటి






**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు దక్షిణపువీధి సర్వజన సమ్మేళనం జాతర అమ్మవార్లను దర్శించుకున్న రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ , ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి).వారికి జాతర కమిటీ వారు ఘన స్వాగతం పలికారు.

## దళిత వాడలు పంచాయతీలుగా ఏర్పడాలి

**– సీనియర్ ఐపిఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్**





**చింతలపూడి ,మేజర్ న్యూస్ :** దళిత వాడలు పంచాయతీలుగా ఏర్పడినప్పుడే బడ్జెట్ కేటాయింపులు జరుగుతాయని సీనియర్ ఐ పి యస్ అధికారి పీవీ సునీల్ కుమార్ అన్నారు.చింతలపూడి మండలంలో బోయగూడెం, సుప్రీంపేట పలు చర్చిలలో పాల్గొని, ప్రత్యేక దళిత పంచాయతీలు,దళిత క్రిస్టియన్ లను క్రిస్టియన్‌లుగా గుర్తించలని ఆయన తెలియజేసి, ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసేరు. అనంతరం ఆయన తల్లి సమాధి వద్దకు వచ్చి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2 సార్లు అసెంబ్లీలో రెండు సార్లు బిల్లులు పెట్టినా అమలు కాలేదని,చదువుకునే యువతకి ఎటువంటి హామీలు లేకుండా 2 కోట్లు వరకు డాక్టర్, ఇంజనీర్ చదువుకునే వారికీ వడ్డీలేని రుణాలు ఇవ్వాలని కోరారు.చర్చిలలో దైవ సంబంధిత విషయాలు కాకుండా ఇటువంటి విషయాలు గురించి చర్చలు జరగాలి అని అన్నారు.దళితవాడ ప్రత్యేక పంచాయతీ ల ఆవశ్యకతను వివరించారు. తద్వారా దళితవాడలు అభివృద్ధి చెందటానికి అవకాశం ఉందని సునీల్ కుమార్ అభిప్రాయపడ్డారు.